## 42. నాదనామక్రియ రాగం - ఖండచాపు తాళం

15వ మేళకర్త మాయామాళవగౌళ జన్యం - సరిగమపదని - నిదపమగరిసనిస

**పల్లవి :**

సా రి ప మ ॥ గమ గ రి స రి ॥ ప మ గా రి ॥ సా ; , ॥
కంటి నే . ॥ డు . . . . . ॥ మా . రాము ॥ ల . . ॥

స రి గా రి ॥ మా మా , ॥ గ మ ప ద ప ॥ ప మ గ రి స ॥
క నుగొంటి ॥ నే ను . ॥ మా . రా . ము ॥ ల . . . . ॥

**అనుపల్లవి :**

ప ద ప పమ గ ॥ మా పా ప ॥ ప ద ని ప ద ॥ మ ప ప పా ॥
కం టి నే . . ॥ డు భ క్త ॥ గ ణముల . ॥ బ్రో . చు మా ॥

మ గ మ పా ॥ ప ద ద ప మ ॥ గ మ పా మ ॥ గమ గ రి స ని ॥
ఇ ం టి వే ॥ లుపు భ . ద్ర ॥ గి రి ను న్న ॥ వా . . ని ని . ॥ కంటినేడు॥

**చరణములు :**

1. ప మ గా రి ॥ సా సా రిని ॥ స రి గా రి ॥ మా మ మా ॥
చెలు వొ ప్ప ॥ చు న్న ట్టి . ॥ సీ . తా స ॥ మే తు డై ॥

మ గ మ పా ॥ ద ప ద ప ద ॥ మ ప ద ప మ ॥ గా రి స ని ॥
కొ లు వు దీ ॥ రి న మా . . ॥ కో . ద ం డ ॥ రాముని . ॥

2. గ గ మ గ రి ॥ స స స రి ని ॥ స రి గా రి ॥ మా మ మా ॥
త ర ణి కుల ॥ తి ల కుని . ॥ ఘన నీ ల ॥ గా త్రు ని ॥

గ మ పా ద ॥ ప ద మ ప మ ॥ గ మ పా మ ॥ గ మ గా రి ॥
క రు ణా ర ॥ సముగు రియు ॥ క ను దో యి ॥ గ ల వా ని ॥ కంటినేడు ॥

3. గమ గా రి ॥ సా సా రిని ॥ సరిగ గరి ॥ మమమమా ॥
కురు ముం జి ॥ ముత్యా ల . ॥ సరములు . ॥ మె రయ గా ॥

గ మ పా ప ॥ పదపా మ ॥ గమప దప ॥ మగరిసని ॥
మురి పెంపు ॥ చిరు గ వ్వు ॥ మో . ము గ లి ॥ గి నవా . ని ॥ కంటినేడు . . .

4. గగమ గా ॥ రిస సా రిని ॥ సరి గరి గ ॥ మ మ మా మ ॥
కరకు బం ॥ గరుచే ల . ॥ కాం తి జగ ॥ ము లు గ ప్ప ॥

గమ పా ప ॥ దపదమప ॥ గమ పా మ ॥ గ మ గరి సని ॥
శ ర చా ప ॥ ములుకే . లి ॥ ధ రి యించు ॥ స్వా . . మి ని . ॥ కంటినేడు . . .

5. గగమ గమ గ ॥ రిస సా రిని ॥ సరిగరిగ ॥ మమ మా మ ॥
ధ ర ణి పై . . ॥ శ్రీ . రా మ . ॥ దా . సునే . ॥ లె డు వా ని ॥

గమ ప ప ప ॥ దపదమప ॥ గా మ ప మ ॥ గ మ గరి సని ॥
ప ర మపురు ॥ షు ం డై . న ॥ భ ద్ర గి రి ॥ స్వా . . మి ని . ॥ కంటినేడు ॥

(మిగిలిన చరణములు పైదానివలె పాడుకోదగును)

# 42. కంటినేడు

**పల్లవి :**

కంటినేడు మా రాముల - కనుగొంటినేను మా రాముల

**అనుపల్లవి :**

కంటినేడు భక్త గణముల బ్రోచు మా
ఇంటి వేలుపు భద్ర గిరి నున్నవానిని ॥ కంటినేడు ॥

**చరణములు :**

1. చెలువొప్పు చున్నట్టి - సీతా సమేతుడై
   కొలువు దీరిన మా - కోదండ రాముని ॥ కంటినేడు ॥

2. తరణి కుల తిలకుని - ఘన నీలగాత్రుని
   కరుణా రసము గురియు - కనుదోయి గలవాని ॥ కంటినేడు ॥

3. కురు ముంజి ముత్యాల - సరములు మెరయగా
   మురిపెంపు చిరునవ్వు - మోము గలిగిన వాని ॥ కంటినేడు ॥

4. ఘల్లు ఘల్లు మను పైడి - గజ్జెలందెలు మ్రోయగ
   తళుకు బెళుకు పాద - తలము గలిగిన వాని ॥ కంటినేడు ॥

5. కరకు బంగరు చేల - కాంతి జగములు గప్ప
   శరచాపములు కేల - ధరియించు స్వామిని ॥ కంటినేడు ॥

6. ధరణిపై శ్రీరామ - దాసునేలెడు వాని
   పరమ పురుషుండైన - భద్రగిరి స్వామిని ॥ కంటినేడు ॥